RNI : APTEL / 2023 / 89152
# షణ్ముఖి వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక
సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 2 మార్చి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers

# అక్రమ సరఫరాపై ఉక్కుపాదం



- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం: సీఎం రేవంత్
- నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి
- నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది.

హైదరాబాద్

కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.




## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు

- బ్యాగులు మోయవద్ద కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్
- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది

హైదరాబాద్

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్‌లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు - మిగతా 3లో

## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు

15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

# రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

- కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటాం
- గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోంది
- అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించింది



హైదరాబాద్

ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేం దుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటున్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని - మిగతా 3లో



## మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి

- టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు
- రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుంది
- మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుంది

దోమలపెంట

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి - మిగతా 3లో



# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?



**హైదరాబాద్:** ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు– మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్




**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు. ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు. ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు. యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు



**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూచర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు. రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఅం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు. రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు




-మొదటిపేజీ తరువాయి

మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు” అని ఆరోపించారు. ”హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. “తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..



**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు–3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్థితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్థితులు వచ్చాయి. కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది. మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త ‘పాత్ర’ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 01:** ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి నల్లగండ్ల లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ జెసిఐ సికింద్రాబాద్ వాకర్స్ టౌన్, జెసీఐ ఇండియా రైస్ అప్ 2025 వారి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లోని జిహెచ్ఎంసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ తో పాటుగా సుమిత్ గోయల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా, చతుర్వేది జోన్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా జోన్ 12, వేణు గోపాల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ రీజియన్ సీ జెసీఐ ఇండియా జోన్ 12,హెచ జి ఎఫ్ ప్రెసిడెంట్ సుమతి,హెచ జి ఎఫ్ సెక్రటరీ క్రాంతి హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో సిటిజన్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం జిహెచ్ఎంసీ శానిటేషన్ ఎస్ఆర్పి, ఎస్ఎఫ్ఏ, వర్కర్స్ ను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు బద్దం కొండల్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కుమారి, లక్ష్మి, జయ, అరుణ శ్రీ, సాయి, రవి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 01:** శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా లో గల ప్రభుత్వ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ ఎసీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకెపూడి గాంధీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారి కార్పొరేట్ పాఠశాలల్లో కంటే మిన్నగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఉన్నత విద్య సమర్ధవంతంగా అమలు కావాలంటే ప్రాథమిక విద్యా రంగాన్ని పటిష్టపరచడం ద్వారానే సాధ్యమవుతుందని, పాఠశాల విద్యా రంగాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. విద్యా రంగం మీద సామాజిక స్పృహ, అభివృద్ధి దృక్పథంతో అధిక నిధులను ఖర్చు చేయబోతున్నామని, వీటితో పాఠశాలలకు అవసరమైన అదనపు గదులు, నూతన భవనాలు, తాగునీరు, డిజిటల్ తరగతుల వంటి మౌలిక సదుపాయాలను సంపూర్ణంగా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రతి విద్యార్థికి విద్యే ముఖ్య ప్రామాణికమని అంటూ, ప్రతి విద్యార్థీనీ విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు దేశం గర్వపడేలా శ్రద్ధగా చదువుకొని చదువుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ ఈఈ రామ్ కుమార్, డిఈ ఖలిముద్దీన్, ఏఈ శ్యామ్ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) పి. సుసీంద్ర రావు, మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల హెడ్ సక్రు సబవత్,



రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శేఖర్, సుమన్, నర్సింగ్, ప్రభాకర్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద, నర్సింగ్ రావు, క్రాంతి, గోవర్ధన్, నాయుడు,గోపన్ పల్లి తండా వాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఐలాపూర్ సిద్ధి వినాయక ట్రస్టు ద్వార అనాథలైన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి మార్చి 01:** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన అలవాల గంగాధర్ గుండెపోటు పోటుతో మరణించగా అతని భార్య 8 నెలల క్రితం క్యాన్సర్ తో మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాథలైయ్యారు ఇట్టి విషయం తెలుసుకున్న సిద్ధి వినాయక ట్రస్టు చైర్మన్ గడప శంకర్ వారి ట్రస్ట్ అధ్వర్యంలో మానవతా దృక్పథంతో వారి వారికి వెంటనే ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు భవిష్యత్తులో పిల్లలకు ఎలాంటి సహాయం అవసరం ఉన్నా మేము అండగా ఉంటామని ట్రస్టు చైర్మన్ గడప శంకర్ హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రాణవేని సురేష్, రాజోజీ గోపి, షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ విలేఖరి వెంకటరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి మార్చి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన యాదగిరి లింగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందగా బండి నరసింహస్వామి (ఎల్ఐసి) లింగయ్య మృతుని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. ఆయనతో పాటు గ్రామ పెద్దలు వల్లంభట్ల రవీందర్ రావు, కొలుగూరి రాములు, పనుమటి బిక్షం, కత్తుల వీర బిక్షం, విబికే యాదగిరి లక్ష్మీకాంత, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తొమ్మిదో తరగతి విద్యార్థులకు ముందస్తు పదవ తరగతి పాఠ్యాంశాల బోధన




**షణ్ముఖ వెలుగు చిన్నం బావి మండలం ప్రతినిధి మార్చి 01:** చిన్నం బావి మండల పరిధిలోని వెలగొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి 1 వ తేదీ నుండి ముందస్తు పదవ తరగతి పాఠ్యాంశాలను బోధించుట ప్రారంభించబడింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు 10 వ తరగతి తొలిమెట్టు లాంటిదని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రస్తుతం 9 వ తరగతి చదివే విద్యార్థులకు ముందస్తుగా పదవ తరగతి పాఠ్యాంశాలను బోధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ముందుగానే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవడం, పాఠ్యాంశాల పై మంచి అవగాహన పెంపొందించుకుని ఉత్తమ ప్రతిభతో ఎక్కువ మార్కులు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అడ్వాన్స్ పదవ తరగతి క్లాసులు బోధించి విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టడం చాలా మంచి శుభ పరిణామం అని ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్థులు అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ సాధన కై ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన మాదిగ అమరులకు ఘనమైన నివాళులు



ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు

**షణ్ముఖ వెలుగుకుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 01:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేదని వర్గీకరణ సాధించుకున్నామని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశారు . జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోమని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో దళిత సంఘాల చైర్మన్ బూదాల విజయభాస్కర్ మాదిగ, అబ్రహం మాదిగ, యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు మాల, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని ఆటో బలరాం మాదిగ,కె కురుమయ్య, భూమయ్య, సాగర్ మాదిగ,విజయ్ కుమార్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య మాదిగ, సీనియర్ జర్నలిస్టు సురేందర్ మాదిగ,డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, ఎర్రోళ్ల కృష్ణ మాదిగ, నరేష్ మాదిగ, ముత్యపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 01:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వీయ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్ డీఈవో, ఎంఈవో లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. కలెక్టర్ గా హారిక, డీఈవో గా హరీష్, ఎంఈవో గా శ్రీకాంత్ పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది.అలాగే పాఠశాల హెచ్ఎం గా జయశ్రీ తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య విద్యార్థులను అభినందించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి జయరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ.... విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి పేటకు చెందిన టివి 5 జర్నలిస్టు రచించిన తెగ మురిసిన మేక పుస్తకావిష్కరణ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 01 :** మండల కేంద్రానికి చెందిన టివి 5 సంగారెడ్డి జర్నలిస్టు మంగూరపు విష్ణు ప్రసాద్ రచించిన కవితా సంకలనం తెగ మురిసిన మేక పుస్తక ఆవిష్కరణ ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి పేట నుండి పలువురు జర్నలిస్టులు, నేతలు,విష్ణు ప్రసాద్ మిత్రులు తరలి వెళ్ళారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు,నవతెలంగాణ ఎడిటర్ అనందాచారి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలి, ఎల్లారెడ్డి పేటకు చెందిన సామాన్య శాస్త్రం వ్యవస్థాపకులు



కందుకూరి రమేష్ బాబు, యువ కవి రచయిత నరేష్ కుమార్



సూఫీ, పి శంకర్, అందె భాస్కర్, నవ తెలంగాణ జి ఏం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేద్దాం

**– శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్**



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి మార్చి 01:** వనపర్తి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని శ్రీరంగాపూరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకొని భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోవాలని వారు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి మార్చి 01 :**శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని కంబాళాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను చక్కగా బోధించారని, విద్యార్థుల్లో ప్రధానోపాధ్యాయులుగా నాని,ఎంఈఓగా చరణ్, డిఇఓ గా కార్తీక్ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నలువోతుల విష్ణు వర్ధన్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివ శంకర్,సురేష్ బాబు, వరలక్ష్మి,మాధవి,మాధవి లత,గ్రామ కన్వీనర్ మల్లేష్ యాదవ్,మాజీ సర్పంచ్ వెంకటయ్య,యువ నాయకులు మేకల రాజ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 01:** విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేయిర్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించి ఇలాంటి సైన్స్ ఫేయిర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ మాజీ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు కుమారి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్రేకర్ ను ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 01:** ప్రస్తుతం జిల్లాలో చాలా సబ్ స్టేషన్లలో ఒకే 11 కెవి ఫీడర్ బ్రేకర్ పై రెండు లేదా అంత కంటే ఎక్కువ ఫీడర్లు ఉండి, ఒక ఫీడర్ లో ఏదైనా అవాంతరం ఏర్పడితే బ్రేకర్ ట్రిప్ కావడం వలన రెండు ఫీడర్లు విద్యుత్ సరఫరా లో అంతరాయానికి గురికావాల్సి వస్తున్నది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఫీడర్ కు ఒక అంకితమైన విసిబి నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ నడుం బిగించింది. ఇందులో భాగంగా శనివారం రోజున మల్లాపూర్ మండలం రాఘవ పేట సెక్షన్ పరిధిలోని చిట్టా పూర్ గ్రామం 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన నూతన బ్రేకర్ ప్రారంభించిన సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ మాట్లాడుతూ జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 65 కొత్త విసిబి లు, 29 బే-విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని అందులో సుమారు 15 పూర్తయ్యే దశలో ఉన్నాయని మిగతా బ్రేకర్లు ఏప్రిల్ 15 వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. చిట్టా పూర్ లో నేటి నుండి వినియోగదారులు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లు గంగారాం, రవీందర్, ఏడిఈ మనోహర్, ఏఈ లు సంతోష్, అజయ్, సిబ్బంది సురేష్, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్

# రైతుల జోలికొస్తే ఖబడ్దార్

**నోటీసులు ఇవ్వకుండా భూములు లాక్కోవడం ఏంటి?**

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ధ్వజం**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 01 :** అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో రైతులకు అన్యాయం చేస్తే ఖబర్దార్ అని, యాభై సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ అనుభవిస్తున్న భూములను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా లాక్కుంటారని మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. దుండిగల్ సర్వే నంబర్ 453,454 లోని 40 ఎకరాల అసైన్డ్ భూమిని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఆర్టీఓ కార్యాలయానికి కేటాయించడాన్ని నిరసిస్తూ దుండిగల్ వార్డు కార్యాలయం ఎదుట రైతులు శనివారం దీక్ష చేపట్టారు. దీక్షకు మద్దతుగా ఈటల రాజేందర్ పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములు రైతులకు కేటాయించేందుకు కోనేరు రంగారావు కమిటీని వేశారని, రైతులకు పూర్తి హక్కు కల్పించాలని అప్పట్లో ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. యాభై సంవత్సరాలు కష్టపడి కాపాడుకున్న భూమిని లాక్కుంటామంటే ఊరుకోమని, భారతీయ జనతా పార్టీ తరుపున న్యాయపోరాటం చేస్తామన్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాల్సి వస్తే రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. 20 సంవత్సరాలు సాగులో ఉంటే వారికి పూర్తి హక్కు ఉంటుందని రెవెన్యూ చట్టాలు చెపుతున్నా అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర లో 18 సంవత్సరాలకు, కర్ణాటకలో 22 సంవత్సరాలకే రైతులకు అసైన్డ్ భూమిపై హక్కు కల్పిస్తే తెలంగాణలో 50 సంవత్సరాలు దాటినా హక్కు కల్పించకపోవడం దారుణమన్నారు. భూముల ధరలు పెరగడంతో ప్రభుత్వానికి అసైన్డ్ భూములపై కన్నుపడిందని, సర్వే నంబర్ 453, 454లోని 430 ఎకరాలు రైతులకు కేటాయించిన భూమిని ఇప్పటికే 55 ఎకరాలు డబుల్ బెడ్ రూమ్స్ కు, 40 ఎకరాలు ఆర్టీఓ కార్యాలయానికి, 5 ఎకరాలు గ్రేవీయార్డుకు కేటాయించిందని, మిగతా భూమిని కూడా లాక్కొని వ్యాపార సంస్థలకు కేటాయించాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మాల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సరస్వతి మాత జాతరలో పాల్గొన్న టి పిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 01 :**జగిత్యాల జిల్లా భీమారం మండల దేశాయి పేట గ్రామంలోని సరస్వతి మాత జాతరలో పాల్గొన్న టి పిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి సరస్వతి దేవి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేష్, చెక్క పెళ్ళి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, వినయ్ రెడ్డి జమ్మికుంట రమేష్, కోప్పేలా జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి శేఖర్ రెడ్డి, కుంట తిరుపతి, ఏలేటి రఘు నాంచారి శేఖర్, శ్రీనివాస్ భూమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం భట్టి నియోజకవర్గంలో మరో రైతు ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 01** :తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో మరో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అప్పుల బాధ తట్టుకోలేక తుపాకుల అగ్గి రాముడు (42) అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒక్క చింతకాని మండలంలోనే సంవత్సర కాలంలో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అగ్గి రాముడు మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇటీవల మరణించిన కోళ్ల పాక భీమక్క కుటుంబాన్ని పరామర్శించిన టి పిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 01:** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని కోళ్ల పాక భీమక్క అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి. వారి వెంట మాజీ సర్పంచ్ తేలు నరేష్, పల్లి భీమయ్య, ముంజ కిషన్, బక్కురి నరేష్, కోటగిరి పతి గౌడ్, చెక్కపల్లి సంజీవ్, పెద్దిరెడ్డి స్వామి రెడ్డి, బొమ్మెన ప్రశాంత్,చెక్కపెల్లి శంకర్ ఉన్నారు.

## 'భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ.. ఒకే ఒక్క పరుగు తేడాతో'.. క్లార్క్ జోస్యం



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సెమీస్ బెర్త్‌ను ఖారారు చేసుకున్న భారత జట్టు.. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఆదివారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. అనంతరం రోహిత్ సేన సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా లేదా ఆస్ట్రేలియాతో తలపడే అవకాశముంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా టీమిండియా నిలుస్తుందని క్లార్క్ జోస్యం చెప్పాడు. "ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, భారత జట్లు తలపడతాయని భావిస్తున్నాను. ఆసీస్ ఛాంపియన్స్‌గా నిలవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కానీ టీమిండియాకే విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంటుంది నేను అనుకుంటున్నాను. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ 1 వన్డే జట్టుగా ఉంది. వారిని ఓడించడం అంత ఈజీ కాదు. భారత్, ఆసీస్ మధ్య తుది పోరు హెూరాహెూరీగా జరుగుతుంది. కానీ టీమిండియా ఒక్క పరుగు తేడాతో విజయం సాధిస్తుంది" అని రేవ్ స్పోర్ట్స్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లార్క్ పేర్కొన్నాడు. అదే విధంగా ఈ మెగా టోర్నీ టాప్ స్కోరర్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిలుస్తాడని క్లార్క్ అంచనా వేశాడు. "రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌ను అందుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతడు కటక్‌లో భారీ సెంచరీ సాధించాడు. అద్భుతమైన షాట్లతో అందరిని అలరించాడు. అతడు ఈ మెగా ఈవెంట్‌లో కూడా మంచి టచ్‌లో కన్పిస్తున్నాడు. రోహిత్ భారత్‌కు కీలకంగా మారనున్నాడు. అతడు తన దూకుడును కొనసాగించాలి. పవర్ ప్లేలో పరుగులు రాబట్టాలన్న అతడి ఉద్దేశ్యంలో ఎలాంటి తప్పు లేదు. రోహిత్ అద్భుతమైన ఆటగాడు. రోహిత్ శర్మ టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచిన ఆశ్చర్యపోనవసరం లేదు" అని క్లార్క్ చెప్పుకొచ్చాడు. కాగా బంగ్లాదేశ్‌పై 40 పరుగులు చేసిన హిట్‌మ్యాన్.. పాకిస్తాన్ 20 పరుగులతో క్విక్ ఇన్నింగ్స్ ఆడాడు.

## చివరి త్రైమాసికంలో భారత జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం




2024- 25 సంవత్సరం చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లో భారత వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం మేర నమోదైందని శుక్రవారం స్టాటిస్టిక్స్ అండ్ ప్రొగామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ అధికారిక డేటా తెలిపింది. జులై - సెప్టెంబర్ త్రైమాసికం కంటే చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లోనే ఎక్కువ జిడిపి వృద్ధిరేటు నమోదైంది. రెండో త్రైమాసికంలో 5.6 శాతం వృద్ధిరేటు నమోదైతే.. చివరి త్రైమాసికంలో 6.2 శాతం మేర నమోదైంది. అయితే ఆర్‌బిఐ ఈ త్రైమాసికంలో 6.8 శాతం మేర జిడిపి వృద్ధి రేటు నమోదు కావొచ్చని అంచనా వేసింది. ఆర్‌బిఐ అంచనా కంటే తక్కువగానే జిడిపి నమోదైంది. ఇక 2024-25 సంవత్సరానికి వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.6 శాతం మేర నమోదు కావొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. జనవరి - మార్చి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధి చెందుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది.